RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -4 సంచిక -7 08 మంగళవారం సెప్టెంబర్ 2026 ఎడిటర్ లక్ష్మి నారాయణ




పేజీలు - 6 వెల రూ 5 /--

# పోలీసులకు హైకోర్టు బ్రేక్

**- ఎమ్మెల్యేల్ని అడ్డుకునే అధికారం లేదు,**

**- అడ్డుకోరాదంటూ పోలీసులకు హైకోర్టు ఆదేశం,**

**- ఆ అధికారం స్పీకర్ కే ఉంది,**

**- దురుసు పోలీసులపై చర్యలతో నివేదిక సమర్పించాలి,**

**- బీఆర్ఎస్ పిటిషన్ పై డీజీపీకి హైకోర్టు ఆదేశాలు,**

హైదరాబాద్, సెప్టెంబర్ 07

శాసనసభలోకి వెళ్లకుండా ఎమ్మెల్యేలను అడ్డుక నే అధికారం పోలీసులకు లేదని హైకోర్టు సోమవారం స్పష్టం చేసింది. శాసనసభనియమావళి, నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చర్య తీసుకునే అధికారం స్పీకర్కు మాత్రమే ఉందని, అంతేగానీ పోలీసులకు కాదని స్పష్టం చేసింది. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రవేశాన్ని అడ్డుకోరాదని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అంతేగాకుండా ఎమ్మెల్యేలపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించి చర్య తీసుకుని ఆ నివేదికను సమర్పించాలని డీజీపీని ఆదేశిస్తూ విచారణను 21కి వాయిదా వేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై వివరణ ఇవ్వాలంటూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డీజీపీ, పోలీసు కమిషనర్, డీసీపీ, సైఫాబాద్ ఎస్చ, స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది. శాసనసభలోకి వెళ్లకుండా తమ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడంతోపాటు పోలీసుల దాడిని సవాలు చేస్తూ బీఆర్ఎస్ డిప ?యటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస యాదవ్ సోమవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి. మాధవీదేవి మధ్యాహ్నం 3.30 గంటలకు విచారణ చేపట్టారు. బీఆర్ ఎస్ తరపున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదనలు వినిపిస్తూ సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి ప్రవేశించనివ్వలేదన్నారు. ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై పోలీసులను ప్రశ్నిస్తే ఎలాంటి సమాధానం ఇవ్వలేదని తెలిపారు. ఒక మహిళా ఎమ్మెల్యే చీర లాగారని, మాజీ



హోం మంత్రిగా పని చేసిన మరో మహిళా ఎమ్మెల్యే మెడను పట్టుకుని పోలీసులు అనుచితంగా వ్యవహరించారన్నారు. మహిళా ఎమ్మెల్యేలున్నప్పటికీ అక్కడ ఒక్క మహిళా పోలీసూ లేరన్నారు. పోలీసుల దురుసు ప్రవర్తనపై ఆధారాలుగా ఫొటోలను పిటిషన్తో పాటు జత చేశామని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనగా నినాదాలున్న నల్లటి టీషర్టులు ధరించిన ఎమ్మెల్యేలపై పోలీసులు దాడికి దిగారన్నారు. పోలీసుల దాడిలో ఎమ్మెల్యేల్లో కొందరు గాయపడ్డారని, వారికి డాక్టర్లు చికిత్స అందించారన్నారు. గతంలో పార్లమెంట్లో రాహుల్గాంధీ టీషర్ట్ వేసుకుని వెళ్లారని, ప్లకార్డులు పట్టుకుని హాజరయ్యారన్నారు. ఎమ్మెల్యేలను అడ్డుకోకుండా పోలీసులకు ఆదేశాలివ్వాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యేలపై దాడికి దిగిన పోలీసులను గుర్తించి వారిపై చర్య తీసుకునేలా డీజీపీని ఆదేశించాలని కోరారు. రాష్ట్ర హోంశాఖ తరపు న్యాయవాది మహేష్ రాజె వాదనలు వినిపిస్తూ శాసనసభనియమావళి ప్రకారం సభ్యులు ఎలాంటి బ్యాడ్జీలు ధరించరాదని, అలాగే ప్రదర్శించరాదన్నారు. శాసనసభ్యులు నినాదాలు ముద్రించిన నల్లని టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళు తుండటంతో బహుశా పోలీసులు అడ్డుకుని ఉంటారన్నారనగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మరి చీర ధరించి వెళుతున్న మహిళా ఎమ్మెల్యేలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీశారు. ఫొటోలను పరిశీలిస్తే వాళ్ల మెడపై చేతులు వేసి గెంటాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందనగా పూర్తి వివరాలు చెప్పడానికి గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి శాసనసభలోకి వెళ్లకుండా ఎమ్మెల్యేలను అడ్డుకోరాదని పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్య తీసుకుని నివేదిక సమర్పించాలని డీజీపీకి ఆదేశించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలని



## తెలంగాణ అసెంబ్లీలో ఊహించని పరిణామం.

### కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్

తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సభలో తీవ్ర దుమారం చెలరేగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చర్చ మధ్యలో చైర్ లో ఉండగానే కంటతడి పెట్టారు. ఉదయం అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మధ్యాహ్నం సభలో చర్చ కొనసాగుతుంది. సభాపతి అనే చూడకుండా అసభ్య పదజాలంతో దూషించిన తాత మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తో సహా పలువురు మంత్రులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సభాపతికి జరిగిన అవమానం సభ్య సమాజానికి జరిగిన అవమానం అని అన్నారు. నోటితో పలకరానటువంటి భాష వాడిన తాతా మదన డిస్మిస్ చేయాలని కోరారు. ఇక బిజెపి ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాతా మధు వాడిన భాషను బిజెపి ఖండిస్తుందని అన్నారు. స్పీకర్ పై అసభ్యకర భాషను వాడిన సభ్యుని వెంటనే భర్తరఫ్ చేయాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి కామెంట్ చేశారు. ఈ క్రమంలోనే సభ కొనసాగుతున్న సమయంలో స్పీకర్ ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు.

## స్పీకర్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ

**- తాతా మధు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి,**

**- మంత్రి శ్రీధర్ బాబు,**



హైదరాబాద్ సెప్టెంబర్ 07

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజేనెలకొన్న గందరగోళంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు తీవ్రంగా స్పందించారు. సోమవారం సీఎల్పిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లా డారు. స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. స్పీకర్ స్థానాన్ని, సభా సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. తాతా మధు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తాత మధు చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ అధ్యక్షులుగా ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ స్పందిం చాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు 22--ఏ నిషేధిత జాబితాలో భూ ముల చేరికపై బీజేపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగిన నేపథ్యంలోనూ శ్రీధర్ బాబు స్పందించారు. ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బిజినెస్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం మేరకు చర్చ చేపడతామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు వెల్లోకి వచ్చి పట్టుబట్టడం సరికాదన్నారు ఏ సమస్య ఉన్నా సభలో చర్చించుకునే అవకాశం ఉందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సభా వ్యవస్థను బలహీనపరిచేలా వ్యవహరించడం సరికాదని, సభ్యు లంతా సభా సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. స్పీకర్ చైర్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని అన్నారు.

# స్పీకర్‌ను అవమానించడం సభను అవమానించడమే

**- బీఆర్ఎస్ తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం,- తాతా మధు వ్యాఖ్యలు క్షమించరాని నేరం,**

**- రాజకీయాలకు అతీతంగా ఖండించాలి,- సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ**

**- బెదిరింపులతో వ్యవస్థలను లొంగదీసుకోలేరు,- నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అవమానం,**

**- మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి,- కేసీఆర్ క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్,**

**- మధు సభ్యత్వం రద్దు చేయాలి,- సభా గౌరవాన్ని కాపాడాలి,- సీఎం రేవంత్‌రెడ్డి,**

హైదరాబాద్ సెప్టెంబర్ 07

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కించపరిచేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై సోమవారం అసెంబ్లీలో తీవ్ర చర్చ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ పదవి అత్యున్నత రాజ్యాంగబద్ధమైన స్థానం అని, సభాపతిని గౌరవించడం మన సంప్రదాయమని సీఎం అన్నారు. స్పీకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడటం కేవలం వ్యక్తిగత అవమానం కాదని, మొత్తం శాసనసభకు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. ఈ ఘటన తెలంగాణకు ఒక చీకటి రోజని ఆవేదన వ్యక్తం చేశారు.అనుచిత భాషతో దూషించడం క్షమించరాని నేరమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇది కేవలం దళితుడికి జరిగిన అవమానం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలను రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వం సంయమనం పాటిస్తుంటే దాన్ని చేతకానితనంగా భావిస్తున్నారని, బెదిరింపులు, దౌర్జన్యాలతో వ్యవస్థలను లొంగదీసుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని సీఎం హెచ్చరించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా క్షమాపణ చెప్పాలని సభా నాయకుడిగా డిమాండ్ చేశారు.అంతేకాకుండా తాతా మధుతో రాజీనామా



చేయించాలని, ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. దీంతో అసెంబ్లీలో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.




# క్యాంటీన్‌లో బొద్దింకల సంచారం.. పట్టించుకునే వారు ఎక్కడ

**“మంగళపల్లి శ్రీ ఇందు కాలేజీ క్యాంటీన్‌లో అపరిశుభ్రతపై విద్యార్థుల ఆవేదన”**



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 7:-
ఇబ్రహీంపట్నం: మంగళపల్లి: వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజూ వచ్చిపోయే మంగళపల్లి శ్రీ ఇందు కాలేజీ క్యాంటీన్‌లో అపరిశుభ్రత రాజ్యమేలుతోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన క్యాంటీన్‌లో కనీస పరిశుభ్రత ప్రమాణాలు కూడా పాటించడం లేదని వాపోతున్నారు. క్యాంటీన్ పరిసరాల్లో ఎక్కడ చూసినా బొద్దింకలు కనిపిస్తున్నాయని, ఫ్లోర్‌ను సైతం సక్రమంగా శుభ్రం చేసే పరిస్థితి లేదని విద్యార్థులు చెబుతున్నారు. వందలాది మంది విద్యార్థులు నిత్యం ఆహారం తీసుకునే ప్రదేశంలో ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం కొనసాగడం వల్ల తమ ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాంటీన్ నిర్వహణపై కాలేజీ యాజమాన్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సి ఉన్నప్పటికీ, పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులు క్యాంటీన్‌ను తనిఖీ చేసి, ఆహార నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించాలని వారు కోరుతున్నారు.విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో కాలేజీ యాజమాన్యం, అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యేలపై దాడికి నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దహనం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 7:-
ఇబ్రహీంపట్నం: అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మంగపల్లి గేట్ వద్ద జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాగర్ హైవేపై భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళన కారణంగా సాగర్ హైవేపై వాహనాల రాకపోకలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ధర్నాను విరమించాలని పోలీసులు కోరడంతో బీఆర్ఎస్ నాయకులు, పోలీసుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిపక్ష గొంతును అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. కేసీఆర్ సైన్యాన్ని ఎదుర్కోలేకే ప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అనుమతించకపోవడం దేశ చరిత్రలోనే అరుదైన ఘటనగా అభివర్ణించారు. రాహుల్‌గాంధీ నల్ల టీషర్ట్‌తో పార్లమెంట్‌కు వెళ్లొచ్చని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాత్రం ఎందుకు వెళ్లకూడదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలాన్ని చాటుతామని స్పష్టం చేశారు

# సమీకృత జిల్లా కార్యాలయం ప్రజావాణికి 56 దరఖాస్తులు.. పరిష్కారంపై ఫోకస్

**-“మట్టి వినాయకుడికే ప్రాధాన్యం.. కలెక్టర్ పిలుపు”**



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 7:-
రంగారెడ్డి జిల్లా: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిపై తక్షణ చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా మొత్తం 56 వినతులు నమోదయ్యాయి.వాటిలో 27 దరఖాస్తులు రెవెన్యూ అంశాలకు సంబంధించినవి కాగా.. మరో 29 వినతులు ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందినవిగా అధికారులు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. సమస్యలను రోజుల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కాగా.. సెప్టెంబర్ 14న వినాయక చవితి నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన ‘మట్టి గణపతిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం’ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండి, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని ప్రజలకు సూచించారు. సహజ రంగులు, పర్యావరణహిత అలంకరణలు వినియోగించాలని కోరారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్వో శారదతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల గొంతు నొక్కితే సహించేది లేదు

**- రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి:**
**-బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల రంజిత్‌కుమార్**

హైదరాబాద్ ఎస్టేట్, సెప్టెంబర్ 7 వరంగల్:
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల రంజిత్‌కుమార్ ఆరోపించారు. రూ.15 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం ధర్నాచౌక్‌లో నిర్వహించ తలపెట్టిన ‘విద్యార్థి మహాధర్నా’కు అనుమతి నిరాకరించడం ద్వారా ప్రశ్నించే గొంతులను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆందోళనలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయాలని చూస్తే భయపడేది లేదని రంజిత్‌కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలకు ఆహ్వానం

**- 9న పరకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎంపికలు**



పరకాల, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:
పరకాల మండలంలోని పాఠశాలల విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపికలు ఈ నెల 9న నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో అండర్--14, అండర్--17 బాలురు, బాలికల విభాగాల్లో ఎంపికలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల నుంచి ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎంపికల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకోవాలని ఎంఈఓ కోరారు. ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అర్హత కలిగిన విద్యార్థులను ఎంపికలకు పంపించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.




# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన వెంకట్‌రెడ్డి

**- ఫిజికల్ డైరెక్టర్ సేవలు చిరస్మరణీయం: మడే బిక్షపతి**

హనుమకొండ, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:
క్రీడల్లో విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఫిజికల్ డైరెక్టర్ బొబ్బిలి వెంకట్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి అన్నారు. శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం సేవలందించి ఆగస్టు 31న ఉద్యోగ విరమణ చేసిన వెంకట్‌రెడ్డి సన్మాన కార్యక్రమం హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డిని బిక్షపతి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావానికి ఆయన ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడిగా రాణించడంతో పాటు, ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందించారని తెలిపారు. ఆయన శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు క్రీడా కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడటం వెంకట్‌రెడ్డి సేవలకు నిదర్శనమన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా పూర్వ విద్యార్థులు, క్రీడాకారులు తరలివచ్చి సత్కరించడం ఆయన సేవలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ద్రోణాచార్య, డాక్టర్ గట్టి ఎల్లయ్య, శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీడీవో కృష్ణయ్య, ఏసీపీ నాగయ్య, బొబ్బిలి యాకోబురెడ్డి, బొబ్బిలి లింగారెడ్డి, మర్రి ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ సత్యం, నేతాజీ వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తాత మధు వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించాలి

**- స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలి.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి: దాడి శివ**



గీసుకొండ, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గీసుకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దాడి శివ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు, విమర్శలు సహజమే అయినా వ్యక్తిగత స్థాయికి దిగజారి రాజ్యాంగ పదవుల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదన్నారు. తాత మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని దాడి శివ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరారు. దళితుడైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శాసనసభ స్పీకర్‌గా నియమించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. దళితులకు అధికారం, ప్రాధాన్యం కల్పించే విషయంలో గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన విధానాలను ప్రజలు గమనించాలని దాడి శివ సూచించారు. కేసీఆర్, కేటీఆర్ తీరుతోనే బీఆర్ఎస్ నేతలు అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు

# 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

**- 420 హామీలను అమలు చేయాలి.. - ఐనవోలులో ఎంపీడీవోకు వినతిపత్రం**



ఐనవోలు, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు తక్కళ్లపెల్లి చందర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఐనవోలు మండల కేంద్రంలో నిరసన చేపట్టి, 420 హామీల అమలుపై ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. దాదాపు మూడేళ్ల పాలన పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు పూర్తిస్థాయి అమలు కనిపించడం లేదన్నారు. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మండల సర్పంచుల ఫోరమ్ కన్వీనర్ గడ్డం రఘువంశీగౌడ్, సర్పంచ్ షేక్ ఉస్మాన్ అలీ, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, మాజీ దేవస్థాన చైర్మన్ మునిగాల సమ్మయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పదేళ్లు అధికారం అనుభవించి చెన్నూరుకు ఏం చేశారు?

హైదరాబాద్ ఎస్టేట్ 07సెప్టెంబర్ మంచిర్యాల
మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ అసహనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజాదరణను చూసి ఓర్వలేకనే బాల్క సుమన్ మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాకా వెంకటస్వామి కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు బాల్క సుమన్‌కు లేదని వారన్నారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబం దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తున్న కుటుంబమని, ప్రజా సేవలో తమ కుటుంబానికి ఉన్న చరిత్రను బాల్క సుమన్ తెలుసుకోవాలని సూచించారు.
పదేళ్లు అధికారం అనుభవించి చెన్నూరుకు ఏం చేశారు.? బాల్క సుమన్ పదేళ్ల పాటు ఎంపీగా, ఎమ్మెల్యేగా వివిధ పదవుల్లో ఉన్నప్పటికీ చెన్నూరు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బాల్క సుమన్ పదేళ్ల రాజకీయ జీవితంలో చెన్నూరు నియోజకవర్గానికి ఎన్ని శాశ్వత అభివృద్ధి పనులు తీసుకొచ్చారు? ఎన్ని పరిశ్రమలు తీసుకొచ్చారు? ఎన్ని ఉద్యోగాలు కల్పించారు? యువత కోసం ఏం చేశారు? సింగరేణి కార్మికుల కోసం ఏం సాధించారు?" అని ప్రశ్నించారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని ప్రకటించారు.
బాల్క సుమన్ తన పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గంతో పాటు తెలంగాణ యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఏటీసీ లు, టుమాకామ్ , స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ అందించి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ యువతకు విదేశాల్లో కూడా మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి వివేక్ వెంకటస్వామి చేస్తున్న ప్రయత్నాలు నిరుద్యోగ కుటుంబాల్లో కొత్త ఆశలు నింపుతున్నాయని అన్నారు గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన చెన్నూరు నియోజకవర్గంలో ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు, పట్టణాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేస్తున్న మంత్రి కి అడ్డంకులు సృష్టించడం కాదని నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే సహకరించాలని బాల్క సుమన్‌కు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, మహిళలు, పేదలు, విద్యార్థులు, యువత, వృద్ధులు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు



అమలు చేస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సింగరేణి సంస్థపై అప్పుల భారం పెరిగిందని, ఉద్యోగుల సంఖ్య తగ్గిందని సింగరేణి ఉద్యోగుల సంఖ్య 2014లో లక్ష నుంచి 2023 నాటికి 30 వేలకు పడిపోయిందని అన్నారు సింగరేణి బలోపేతం, కార్మికుల సంక్షేమం కోసం కాకా వెంకటస్వామి కుటుంబం చేసిన కృషి గురించి బాల్క సుమన్‌కు తెలియదా?" అని ప్రశ్నించారు.
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, అనేక వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో నిరాశ కలిగించారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు గుర్తుకు రాలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేయడం ఎందుకు?" అని ప్రశ్నించారు. ప్రజల దృష్టిని తనవైపు మళ్లించడానికి, మీడియాలో ప్రతిరోజూ కనిపించడానికి బాల్క సుమన్ మంత్రి వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్‌కు నిజంగా చెన్నూరు అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వ్యక్తిగత విమర్శలు మానుకుని అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడం కాదు.. చేతనైతే సహకరించాలని హితవు పలికారు. లేదంటే ప్రజలే బాల్క సుమన్‌కు తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి చందనగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి ఎర్రబెల్లి రాజేష్ కార్యదర్శులు శ్రీనివాసరావు, పైడాకుల శ్రీనివాస్ నాయకులు కొక్కుల సతీష్, బొద్దుల ప్రేమ్ సాగర్,రాజ్ కుమార్, పోగుల లచ్చులు, అందుగుల మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య కరెంట్ సమస్యతో ప్రజలు నానా అవస్థలు పడుతున్న పట్టించుకోని అధికారులపై MLA, జిల్లా కలెక్టర్ గార్లు చర్యలు తీసుకోవాలని లిప్రజావాణి లో వినతి పత్రం

### అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర, మండల నాయకుల డిమాండ్

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్ జిల్లా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రజలు నీటి సమస్య కరెంట్ సమస్యతో ప్రజలు మహిళలు గర్భిణీలు బాలింతలు ఇబ్బంధులు పడుతున్నారని వెంటనే సంబంధించిన అధికారులు సర్పంచ్ లు సమస్య పరిష్కరించాలని పట్టించుకోని అధికారులపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారు చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కోరారు.ఈ రోజు చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నీటి సమస్య కరెంట్ సమస్య పరిష్కరించాలని ప్రజావాణి లో ఎంపిడిఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

అనంతరం మల్లయ్య మాట్లాడుతూ గత 15 రోజుల నుండి నీళ్ళు సక్రమంగా రావడం లేదని అన్నారు . మిషన్ భగీరథ నీళ్లు 5 రోజులు మొత్తమే రాలేదని, ఇప్పుడు అంతరాయంతో వచ్చిన నీళ్ళు సరిపోవడం లేదని తెలిపారు. సర్పంచ్ లు గ్రామాలలో బావి నీళ్లు నల్లాల ద్వారా ప్రజలకు అందించాలన్నారు. అలాగే కరెంట్ పగలే కాకుండ




రాత్రి సమయాల్లో పోతుందని చెప్పారు రాత్రి సమయాల్లో చీకట్లో విషాపురుగులు తేళ్ళు పాములు దోమలు వస్తున్నాయని చిన్న పిల్లలు మహిళలు గర్భిణీలు బాలింతలు భయపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైన సంబంధించిన అధికారులు నీటి సమస్య కరెంట్ సమస్య పరిష్కరించాలని లేనియెడల సమస్యలు పరిష్కరించే వరకు మహిళలతో కలిసీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాం. నీటి సమస్య కరెంట్ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే గారు జిల్లా కలెక్టర్ గారు ఈ సమస్యలు పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్ గుర్రం తిరుపతి మైదం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు విద్యార్థుల పక్షాన బీజేపీ పోరాటం: బుర్ర వెంకటేష్ గౌడ్

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
చిట్యాల: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.11 వేల కోట్లపైగా ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసే వరకు బీజేపీ విద్యార్థిని, విద్యార్థులకు అండగా నిలుస్తుందని బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు.ఫీజు బకాయిల పేరుతో విద్యార్థుల భవిష్యత్తుతో



రేవంత్ సర్కార్ ఆటలాడుతోందని ఆయన విమర్శించారు. ఫీజు బకాయిల విడుదల కోసం భారతీయ జనతా పార్టీ చేపట్టిన "ఫీజు బకాయి -- బీజేపీ బడాయి" కార్యక్రమంలో భాగంగా ఈరోజు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైతే మరో ఉద్యమానికైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని బుర్ర వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు.అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సర్పంచ్ గొర్రె శేషి మండల ప్రధాన కార్యదర్శి ఎఎఘుఎ శ్రీకాంత్, రాయిని శ్రీనివాస్ ,ఓదెల శ్రీహరి,పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభ గేటు వద్ద మహిళా నేతలపై దౌర్జన్యం.. -సబితా ఇంద్రారెడ్డి ఫైర్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 7:-
హైదరాబాద్: అసెంబ్లీ పరిసరాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. మహిళా ప్రజాప్రతినిధులతో పోలీసులు వ్యవహరించిన విధానం ఆందోళన కలిగించేలా ఉందని ఆమె పేర్కొన్నారు.ప్రజల తరపున తమ వాణిని వినిపించేందుకు శాసనసభ వైపు వెళ్తున్న సమయంలో తమను నిలువరించడం సరికాదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళా సభ్యుల విషయంలోనూ పోలీసులు సంయమనం పాటించాల్సి ఉండేదని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలో కొద్దిపాటి అప్రమత్తత లోపించినా మహిళా సభ్యులకు ప్రమాదం జరిగే అవకాశం ఉండేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తరపున ప్రశ్నించే ప్రతినిధులను ఇలా అడ్డుకోవడం శాసన వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీస్తుందని



వ్యాఖ్యానించారు. అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఘటనపై ఉన్నతస్థాయి విచారణ నిర్వహించి, విధుల్లో నిర్లక్ష్యం లేదా అతిగా వ్యవహరించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు గౌరవం, భద్రత కల్పిస్తామని చెప్పే పాలకులు ముందుగా మహిళా ప్రజాప్రతినిధుల విషయంలో అదే విధానాన్ని పాటించాలని సూచించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వివరణ ఇవ్వాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలకు స్థానం ఉండాలని, ప్రతిపక్ష స్వరాలను నిలువరించడం పరిష్కారం కాదని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.



## ఆరూరి రమేష్‌పై అసత్య ఆరోపణలు సహించం

**- కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రఘువంశీగౌడ్ హెచ్చరిక**

ఐనవోలు, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:
మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు ఆరూరి రమేష్‌పై కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు గడ్డం రఘువంశీగౌడ్ హెచ్చరించారు. ఆరూరి రమేష్ సహకారంతో రాజకీయంగా, వ్యక్తిగతంగా లబ్ధి పొందిన వారే ఇప్పుడు ఆయనపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం ఉందనే అహంకారంతో కొందరు కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజలు అన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలే అంతిమ తీర్పు ఇస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన రఘువంశీగౌడ్.. ప్రజలకు ఎవరు అండగా నిలిచారు, ఎవరు సమస్యలను పట్టించుకున్నారో భవిష్యత్తులో తేలిపోతుందన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వారికి గుణపాఠం చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా చిట్యాలలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్
చిట్యాల, సెప్టెంబర్ 07 : అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం, కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చిట్యాలలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గొర్రె సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు డ్రామాలకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులను అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నంత మాత్రాన తమ పోరాటం ఆగదని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడతామని అన్నారు.మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దుర్మార్గంగా ఉందని ఆయన ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినదని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పొద్దున లేస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజాపాలన పేరుతో దగా పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గొర్రె సాగర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దామెర రాజు, మాజీ సర్పంచి పుట్టపాక మహేందర్, నాయకులు చిలుముల రమణాచారి, మర్రి నరేష్, వేముల హరీష్, వేముల శ్రీను,
పుట్టపాక మహేందర్, ఏ లగొండ తిరుపతి, అన్నం సంతోష్, వైనాల శ్రీనివాస్, పాసిగంటి రవీందర్, ఎలామాద్రి సుమన్, ఎలాగోండా కోటేశ్వరరావు, మహేందర్, నరేష్, రాజు. పర్లపెల్లి భద్రయ్య, బుట్టి ఉపేందర్, సాదా లక్ష్మణ్, కట్కూరి రాజేందర్, కానుగుల కొమురయ్య,ఎం అలీ పాషా, నల్ల అశోక్, పోషాల అరవింద్, మేదరి సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ మ్యాప్స్ మార్గదర్శక సాంకేతికతతో సరికొత్త బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనాలు

**-కాచిగూడ సిద్ధి వినాయక బజాజ్ విక్రయ కేంద్రంలో ఆవిష్కరించిన ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ జ్ఞానేశ్వర్**

కాచిగూడ, సెప్టెంబర్ 07:
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, గూగుల్ మ్యాప్స్ ద్వారా ప్రతి మలుపునూ స్పష్టంగా సూచించే సరికొత్త బజాజ్ పల్సర్ ఎన్ 160, పల్సర్ 150, పల్సర్ 125 నూతన శ్రేణి వాహనాలను కాచిగూడ లోని సిద్ధి వినాయక బజాజ్ విక్రయ కేంద్రంలో సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. కాచిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ వి. జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ నూతన మోటార్ సైకిళ్లను సిద్ధి వినాయక ఆటో మొబైల్స్ చైర్మన్ బాబుల్ రెడ్డితో కలిసి మార్కెట్‌లోకి విడుదల చేశారు.
ఈ సందర్భంగా విక్రయ కేంద్రం ప్రతినిధులు మాట్లాడుతూ.. వాహనదారుల ప్రయాణ సౌలభ్యం కోసం బజాజ్ రైడ్ కనెక్ట్ ద్వారా తొలిసారిగా గూగుల్ మ్యాప్స్ మార్గదర్శకత్వం, బ్లూటూత్ అనుసంధానం, ఫోన్ కాల్స్ మరియు సందేశాల ముందస్తు హెచ్చరికలు వంటి అత్యాధునిక సాంకేతిక హంగులను ఈ వాహనాల్లో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.
నూతన వాహనాల ప్రత్యేకతలు:
పల్సర్ ఎన్ 160: ఐదు అంగుళాల పూర్తి రంగుల డిజిటల్ తెర, గూగుల్ మ్యాప్స్ మార్గదర్శక నావిగేషన్, వివిధ ప్రయాణ రీతులు, అత్యాధునిక రెండు చక్రాల బ్రేకింగ్ భద్రతా వ్యవస్థ.
పల్సర్ 150: ఐదు అంగుళాల డిజిటల్ తెర, బ్లూటూత్ అనుసంధానం, నిశ్శబ్దంగా వాహనం ప్రారంభమయ్యే సదుపాయం, మొబైల్ ఛార్జింగ్ వసతి.
పల్సర్ 125: పూర్తి డిజిటల్ తెర, మలుపులను సూచించే మార్గదర్శకత్వం, గేర్ సూచిక, సురక్షితమైన సమగ్ర బ్రేకింగ్ వ్యవస్థ.
కాచిగూడ ప్రధాన రహదారిలోని సిద్ధి వినాయక బజాజ్ విక్రయ కేంద్రంలో ఈ సరికొత్త పల్సర్ వాహనాలు వాహనదారుల పరిశీలనకు, ముందస్తు నమోదులకు మరియు తక్షణ అందజేతకు సిద్ధంగా ఉన్నాయని యాజమాన్యం తెలిపింది. కొనుగోలుదారుల కోసం ప్రత్యేక సులభ వాయిదాల రుణ సదుపాయాలు, ఆకర్షణీయమైన పాత వాహనాల మార్పిడి రాయితీలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విక్రయ కేంద్రం నిర్వాహకులు, వాహన ప్రియులు పాల్గొన్నారు.



# డోలో మాత్రలు మింగిన మహిళ మృతి

**- అపస్మారక స్థితిలో గుర్తింపు.. చికిత్స పొందుతూ కన్నుమూత**

గీసుగొండ, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:
దస్రు నాయక్ తండాకు చెందిన హలావత్ జమ్మి (50) డోలో మాత్రలు మింగి అపస్మారక స్థితికి చేరి చికిత్స పొందుతూ మృతి చెందింది. సెప్టెంబర్ 1న ఉదయం ఆమె అపస్మారక స్థితిలో కనిపించడంతో కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సెప్టెంబర్ 6న మధ్యాహ్నం 3 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసుల వివరాల ప్రకారం.. జమ్మికి కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని, ఘటన జరిగిన సమయంలో ఆమె వద్ద ఖాళీ డోలో మాత్రల ప్యాకెట్ ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. దీంతో ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుడు హలావత్ వీరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో చంచల్‌గూడ జైలు సిబ్బంది పిల్లల ప్రతిభ

హైదరాబాద్: గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, హైదరాబాద్‌లో సెప్టెంబర్ 5, 6 తేదీలలో నిర్వహించిన టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 జాతీయ స్థాయి కరాటే పోటీలలో చంచల్‌గూడ జైలు సిబ్బంది పిల్లలు ఆరుగురు పాల్గొని తమ తమ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ పోటీలలో బండారి ధాత్రి కుమితే విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించడం ప్రత్యేకంగా అభినందనీయమైన విషయం. జాతీయ స్థాయి పోటీలలో కఠినమైన పోటీని ఎదుర్కొని రజత పతకం సాధించిన ధాత్రి,



తన తల్లిదండ్రులతో పాటు చంచల్‌గూడ జైలు సిబ్బందికి గర్వకారణంగా నిలిచారు. ధాత్రితో పాటు కటా విభాగంలో బక్క సుజయ్ దీప్, బక్క సహస్ర, చె. హంసలేఖ, చె. వినోద్ కుమార్, మరోజు కోవిద్ కాంస్య పతకాలు సాధించారు. చంచల్‌గూడ జైలు సిబ్బంది పిల్లలు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను చాటుతూ పతకాలు సాధించడం పట్ల జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీమతి సౌమ్య మిశ్రా, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించుకోవాలని సూచిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి , చంచల్‌గూడ కరాటే కోచ్ కరీం, మరియు అమృత రెడ్డి పాల్గొన్నారు.



# ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోనికి మార్చాలి

**- గదగూటి మహేందర్ ముదిరాజ్**

( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 07:)సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ముదిరాజ్ కులస్తులు వెనుకబడిన కారణంగా ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోనికి మార్చాలని ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద గూటి మహేందర్ ముదిరాజ్ తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రంలో మాట్లాడుతూ... ముదిరాజ్ లను తమకు రావాల్సిన స్థాయిలో విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని తెలిపారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన విధంగా ముదిరాజ్ లను ప్రస్తుతం ఉన్న బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి చేర్చాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ముదిరాజ్ సమాజం సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహించి, జనాభా, ఉద్యోగాలు, విద్య, ఆర్థిక స్థితి, ప్రాతినిధ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పేర్కొన్నారు. విద్య ,ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు.
రాష్ట్రంలో మూడో అతిపెద్ద సామాజికవర్గంగా, బీసీల్లో రెండో పెద్ద కులంగా నిర్ధారించినట్లు తెలిపారు. ముదిరాజ్ సామాజికవర్గం విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్య రంగాల్లో వెనుకబడి ఉన్నదని, మరింత పురోగతి సాధించాల్సిన అవసరమున్నదని బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మారిస్తే భావితరాలకు న్యాయం జరుగుతుందని, జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం నిర్వహించి, రాజ్యాంగబద్ధమైన విధానంలో ముదిరాజ్ సమాజానికి న్యాయం చేయాలని మహేందర్ ముదిరాజ్ కోరారు. ఇది ఎవరికీ వ్యతిరేకమైన డిమాండ్ కాదని ముదిరాజ్ సమాజానికి సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, తగిన ప్రాతినిధ్యం కోసం చేస్తున్న న్యాయమైన పోరాటం అని తెలిపారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యేకు జరిగిన అవమానానికి నిరసనగా నర్సాపూర్‌లో భారీ ఆందోళన

**-కౌడిపల్లి నుంచి భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపు**

**- బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సండ్రు యాదగిరి**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి కౌడిపల్లి
అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి జరిగిన అవమానాన్ని నిరసిస్తూ నర్సాపూర్‌లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నాయకత్వం ప్రకటించింది. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కౌడిపల్లి మండలంలోని మహిళా సర్పంచులు పెద్ద సంఖ్యలో మహిళలను సమీకరించి నర్సాపూర్‌కు తరలిరావాలని పార్టీ పిలుపునిచ్చింది. అదేవిధంగా కౌడిపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించాలని కోరారు. నర్సాపూర్ ఎమ్మెల్యేకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, బీఆర్ఎస్ శ్రేణుల ఐక్యతను చాటేలా ఈ నిరసన కార్యక్రమాన్ని భారీ విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు

# ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మురుపోజు బ్రదర్స్

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 7
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామం ఘనంగా పోచమ్మ బోనాలు ఫలహారం బండితో పోతురాజుల వీరంగాలతో యువకుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్ళు భాగ్యమ్మ తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మురుపోజు ఐశ్వర్ మురుపోజు అరవింద్ మురుపోజు శ్రీనివాస్ చారి మురుపోజు వెంకటేష్ మురుపోజు అభి మురుపోజు పవన్ మహేందర్ రెడ్డి గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# గంగారం గ్రామంలో రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దేవేందర్ నాయక్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 07:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేశామని అన్నారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) చొరవతో మహేశ్వరం మండల కేంద్రంలో అత్యధిక ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టామని గ్రామంలో పేద కుటుంబాలు సంతోషకరంగా ఉన్నారని ప్రజా ప్రభుత్వంలో పేదవాడికి న్యాయం జరుగుతుందని పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో... పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉపసర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఏం మోహన్ పద్మ దేవా ధర్మ రజిత రాజు లావణ్య శ్రీనివాస్ జ్యోతి గోపి విఆర్ఓ శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ రూప అనిత డ్వాక్రా మహిళా మంజుల గ్రామ పెద్దలు గ్రామ మహిళలు తదితులు పాల్గొన్నారు

# పశ్చిమ కాంగ్రెస్ శ్రేణుల నిరసన...

**MLC తాత మధు వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్... -అంబేద్కర్ జంక్షన్ వద్ద దిష్టిబొమ్మ దగ్ధం... సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఎంఎల్సీ మధుపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు...**



హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
హనుమకొండ: దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరసన కార్యక్రమం చేపట్టారు. పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అరూరి సాంబయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని, స్పీకర్ చైర్‌ను అవమానించేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని అవమానమని మండిపడ్డారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. తాతా మధు వ్యాఖ్యలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎమ్మెల్సీ తాతా మధుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.
ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే భర్తరఫ్ చేయాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మేర సంఘం చైర్మన్ వెంకటరాజం,ఎనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక అనిల్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ,లీగల్ సెల్ చైర్మన్ తోట రాజ్ కుమార్,మైనారిటీ సెల్ చైర్మన్ అజీజ్ ఉల్లా బేగ్,×చీఖజ కూర వెంకట్,మీడియా సెల్ ఇంచార్జ్ మార్క విజయ్,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,పోతుల శ్రీమన్నారాయణ,జక్కుల రవీందర్,మామిండ్ల రాజు,బోడ దిన్న,నసీం జహాన్,నాయకులు అంబేద్కర్ రాజు,అంకుస్,కార్తీక్ ,సమత,రహీమున్నీసా మరియు డివిజన్ అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మురుపోజు బ్రదర్స్

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 7
రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామం ఘనంగా పోచమ్మ బోనాలు ఫలహారం బండితో పోతురాజుల వీరంగాలతో యువకుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కళ్ళు భాగ్యమ్మ తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మురుపోజు ఐశ్వర్ మురుపోజు అరవింద్ మురుపోజు శ్రీనివాస్ చారి మురుపోజు వెంకటేష్ మురుపోజు అభి మురుపోజు పవన్ మహేందర్ రెడ్డి గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు



# గిరిజన ఆదివాసీ హక్కులను కాపాడాలి

## -గిరిజన వ్యతిరేక విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడాలి

జంతర్ మంతర్ న్యూ ఢిల్లీ , సెప్టెంబర్ 7, 2026: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల పట్ల వివక్షత చూపుతూ, అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకుండా ఆదివాసీ గిరిజనులను వారి భూముల నుంచి వెళ్లగొట్టే కుట్రలను వెనక్కి తీసుకోవాలని గిరిజనుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ గిరిజన సంఘం (౧+రా) ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ (ఆరా=వీ) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు యం గోపి నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గిరిజనులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు అదే రకంగా దేశవ్యాప్తంగా ఆదివాసి గిరిజనులు తమ సమస్యలకు పరిష్కారం కోసం ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించి తమ సమస్యల పరిస్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు అదే విదంగా

అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గిరిజనులకు భూమిపై హక్కులు కల్పించాలని, గిరిజనులను వారి సాగుభూముల నుంచి తొలగించే




చర్యలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు పోడు సాగుదారులకు హక్కు పత్రాలు అందించాలని కోరారు. అదే విదంగా దేశంలో గిరిజన నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, భూమి తదితర మౌలిక సమస్యలను పరిష్కరించడంతో పాటు గిరిజనుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు ఈ మహాధర్నాలో గిరిజనుల భూ సమస్యలు, అటవీ



హక్కుల చట్టం అమలు, నిరుద్యోగం, విద్య, వైద్యం ఇండ్లు లేని నీరు పెద్ద గిరిజనుల ఇండ్లు ఇండ్ల స్థలాలు కు మూడు లక్షల నుండి ఆరు లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు కేట్ట ఇస్తామని వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు మోసం చేసింది అన్ని కేంద్ర ప్రభుత్వం పై గోపినాయక్ మండి పెట్టారు తదితర సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తామని వారు అన్నారు అదే రకంగా ఈ మహా ధర్నా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి గిరిజన ఆదివాసులు పాల్గొన్నారు అన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు ఈశ్వర్ నాయక్ నేనావాత్ పార్వతి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలన పై BRS పార్టీ సమరభేరి

హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)

మద్దిరాల మండల కేంద్రం చౌరస్తా నుండి ఎంపీడీఓ కార్యాలయం నకు మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో ర్యాలీగా వెళ్లి మండల పార్టీ అధ్యక్షులు రాా రజాక్ ఆధ్వర్యంలో ప్రజావాణి లో ఎంపీడీఓ గార్కి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు పరచాలని వినతిపత్రం అందచేయడం జరిగినది

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి,కోడి శ్రీను, వడ్డాణం మధుసూదన్, సర్పంచ్ లు రాంపాక నాగరాజు,బుక్యా వీరన్న, మునగాల భాస్కర్ రావు,మీసాల సాగారికా మోహన్

లావుడియా వెంకన్న, మారెల్లి యాకయ్య, సూరినేని తిర్మల్ రావు,వల్లపు యాకయ్య,సురారపు రాజు, గాడుదుల లింగరాజు, జీలకర చంద్రసమౌళి,రేసు జగదీష్,బద్దం అమృతా రెడ్డి,సంజీవ రెడ్డి, రేసు వెంకన్న,బొబ్బిలి వెంకన్న,నాగెల్లి శ్రావణ్,మల్లాల నర్సయ్య, వెలుగు వెంకన్న,బెడద వెంకన్న, గుగులోతు రవి, బూర్గుల బాను,శేరి దామోదర్ రెడ్డి, సాధు భాస్కర్ రెడ్డి, రాంపాక మురళి, చామకూరి బిక్షం,తాళ్లపల్లి బోస్, యాకయ్య,పళ్ల శ్రీకాంత్, కొనతం సురేష్,కోమరయ్య,లింగయ్య యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డోలో మాత్రలు మింగిన మహిళ మృతి

## - అపస్మారక స్థితిలో గుర్తింపు.. చికిత్స పొందుతూ కన్నుమూత

గీసుగొండ, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:

దస్రు నాయక్ తండాకు చెందిన హలావత్ జమ్మి (50) డోలో మాత్రలు మింగి అపస్మారక స్థితికి చేరి చికిత్స పొందుతూ మృతి చెందింది. సెప్టెంబర్ 1న ఉదయం ఆమె అపస్మారక స్థితిలో కనిపించడంతో కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సెప్టెంబర్ 6న మధ్యాహ్నం 3 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసుల వివరాల ప్రకారం.. జమ్మికి కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని, ఘటన జరిగిన సమయంలో ఆమె వద్ద ఖాళీ డోలో మాత్రల ప్యాకెట్ ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. దీంతో ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుడు హలావత్ వీరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ఎమ్మెల్యేల అరెస్టు అప్రజాస్వామికం

## - ప్రజా గొంతుకను అణచలేరు.. మల్లంపల్లిలో బీఆర్ఎస్ రాస్తారోకో

మల్లంపల్లి, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:

ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం రాస్తారోకో నిర్వహించాయి. అంబేద్కర్ సర్కిల్ వద్ద 202వ నంబర్ జాతీయ రహదారిపై చేపట్టిన నిరసనలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని, ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్



పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల అరెస్టులను తక్షణమే ఖండించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల అరెస్టులను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బి. ద్రోణాచార్య, నాయకులు పి. శ్రీనివాస్, ఎస్. ప్రభాకర్, ఎస్. సంతోష్, చోటు, రాజేశ్వర్‌రావు, తిరుపతి, పాషా పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

## - ఎన్నికల హామీల అమలులో వైఫల్యంపై కలెక్టరేట్‌లో వినతిపత్రం

హనుమకొండ, సెప్టెంబర్ 7 హైదరాబాద్ ఎస్టేట్:

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపించింది. హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పార్టీ చేపట్టిన వారం రోజుల 'పోరుబాట'లో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ ప్రజావాణిలో పాల్గొని ఏవో గౌరీశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోరిక రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను



ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెయ్యి రోజుల పాలన పూర్తవుతున్నా అనేక హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, పేదలు, విద్య, వైద్యం వంటి కీలక రంగాల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కోరారు. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా స్పష్టమైన కార్యాచరణతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..

# గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేయాలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్

ని డిమాండ్ చేస్తూ,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి గారి మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష గారి ఆధ్వర్యంలో ,మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గజ్వేల్ ప్రజలకు దూరంగా ఉంటూ ఫామ్‌హౌస్‌కే పరిమితమైన నేపథ్యంలో, ప్రభుత్వ సొమ్ముదుర్వినియోగంపై ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ, కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ వరకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తుంకుంట నర్సారెడ్డి గారు మాట్లాడుతూ: గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారానికి ఒకసారి గజ్వేల్‌లో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకుంటానని హామీ ఇచ్చారని, అయితే ప్రస్తుతం షా వ్ ం వ శా న్ కే . వ రి వి ం త వ ం య్ర్యా ర ని విమర్శించారు.ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాని గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ తమకు వద్దంటూ, గజ్వేల్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేగా ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గజ్వేల్ ప్రాంత



సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చెయ్యడం జరిగింది.లి

ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు మరియు ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు గారు పాల్గొనారు

# రావి నారాయణరెడ్డి స్ఫూర్తి చిరస్మరణీయం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 7:-

హయత్‌నగర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మాజీ పార్లమెంట్ సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడు రావి నారాయణరెడ్డి ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి 35వ వర్ధంతిని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ రెండో దశలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం నివాళి కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదలు, రైతుల హక్కుల కోసం రావి నారాయణరెడ్డి చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. తనకు ఉన్న భూమిలో పెద్ద మొత్తాన్ని పేదలకు పంచి, సామాజిక సేవకు అంకితమైన



ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ నుంచి పోటీ చేసి విశేష మెజార్టీతో విజయం సాధించడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమన్నారు. రజాకార్ల దురాగతాలకు వ్యతిరేకంగా అజ్ఞాతంలో ఉండి పోరాటాన్ని నడిపించిన ఆయన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవికా రిసార్ట్ ప్రారంభోత్సవంలో మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 7:-

రంగారెడ్డి జిల్లా మంగళపల్లి--కొంగరకలాన్ ప్రధాన మార్గంలో నూతనంగా రూపుదిద్దుకున్న అవికా రిసార్ట్స్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. సాహెబ్‌గూడ ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఈ రిసార్ట్స్ ప్రారంభ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు డా. పల్లె గోపాల్ గౌడ్తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మరియు బిజెపి పార్టీ నాయకులు పొట్టి ఐలయ్య, పొట్టి రాములు, తదితరులు కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళపల్లి, కొంగరకలాన్, సాహెబ్‌గూడ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొత్త తరహా వసతులతో అవికా రిసార్ట్స్ అందుబాటులోకి రావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. కుటుంబ సమయాన్ని ఆహ్లాదంగా గడిపేందుకు, వివిధ శుభకార్యాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ రిసార్ట్స్ ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అవికా రిసార్ట్స్ నిర్వాహకులకు వట్నాల అనిల్ గౌడ్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు.

